విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

గురువారం 31, అక్టోబరు -2024 4 పేజీలు

టిటిడి బోర్డు సభ్యురాలిగా వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యురాలిగా కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి నియమింఎబడ్డారు. గురువారం ఈ మేరకు ప్రభుత్వం జాబితాను విడుదల చేసింది. గతంలో తిరుమల తిరుపతి దేవస్థానం ఢిల్లీ స్థానిక సలహా మండలి చైర్పర్సన్ గా విశేష సేవలు చేసిన ఆమె.ప్రస్తుతం టిటిడి బోర్డు మెంబర్ గాఎన్నికయ్యారు. వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సతీమణిగా నెల్లూరు జిల్లా వ్యాప్తంగా అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు రెండు పర్యాయాలు వెంకటేశ్వర స్వామి వైభోత్స వాలు నిర్వహించారు. అనేక దేవాలయాల పున ప్రతిష్ఠా పనతో పాటు వివిధ ప్రాంతాల్లో నూతన ఆలయాల నిర్మా ణానికి దానధర్మాలు చేశారు. అలాగే శ్రీకాళహస్తి, జొన్న వాడ, కాణిపాక వంటి ఆలయాల కుంభాభిషేకం తో పాటు వివిధ సేవలు అందించారు. ఇటీవల శ్రీశైలం మల్లికార్జున స్వామికి స్వర్ణ రథాన్ని సమకూర్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిమాట్లాడుతూటీటీడీ బోర్డు మెంబర్గా తనను ఎంపిక చేయడంపై ఆమె హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. తనపై నమ్మకంతో ఈ పదవి కేటాయించడం సంతోషంగా ఉందని, తప్పకుండా ఆ నమ్మకం నిలబెట్టుకొని శ్రీవారి భక్తులకు ఉత్తమ సేవలు అందిస్తామన్నారు. ఆధ్యాత్మికతను పెంపొందించేలా, టీటీడీ విశిష్టతను కాపాడేలా పని చేస్తామన్నారు.ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం

రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుజ్జుల ఈశ్వరయ్య

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకోవడంలో పూర్తిగా విఫలమైందనిఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుజ్జుల ఈశ్వరయ్య అన్నారు. బుధవారం నెల్లూరులోని రైతు సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులకు ఎన్నికల ముందు చెప్పిన వాగ్దానాలలో అన్నదాతలకు ఆదుకుంటామని చెప్పి రూ.20 వేలు వారి అకౌంట్లో వేస్తామన్న ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఇంతకాలమైన ఆ వూసే లేదని ఆయన అన్నారు.ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు షాన్వాస్, ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ షేక్ మున్నా తదితరులు పాల్గొన్నారు. **(వివరాలు మెయిన్‌లో)**

కమ్యూనిస్టుల పోరాటాలు చిరస్మరణీయం :ఈశ్వరయ్య

(వివరాలు మెయిన్‌లో)

జిల్లాలో 4 లక్షల మందికి ఉచిత గ్యాస్ సిలిండర్లు-కలెక్టర్ ఆనంద్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : జిల్లాలో దీపం-2 పథకం కిందఅర్హులైన సుమారు 4 లక్షల మందికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లను నవంబర్ 1వ తేదీ నుండి ప్రభుత్వం అందిస్తుందని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ వెల్లడించారు. దీపం-2 పథకం కింద దీపావళినుండి నుండి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు ప్రకటించడంతో ఆపథకాన్ని పేదలకు అందించే వివరాలను బుధవారం కలెక్టర్ ఎస్ ఆర్ శంకరన్ హాల్‌లో మీడియా సమావేశంలో వివరించారు. జిల్లాలో 4లక్షల 6వేల 522 గ్యాస్ కనెక్షన్లు క్రియా శీలకంగా ఉన్నాయన్నారు. వారందరికీ ఏడాదికి 3ఉచిత సిలీండర్లు ప్రభుత్వం అందిస్తుందన్నారు. జిల్లాలో దీపావళి నుండి 4లక్షల6వేల552 మందికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు ప్రభుత్వం అందిస్తుందన్నారు. లబ్ధిదారులుప్రతి నాలుగు నెలలకు ఒక ఉచిత గ్యాస్ సిలిండర్ పొందవచ్చన్నారు.నవంబర్ 1 నుండి మార్చి 2025 వరకు మొదటి సిలిండర్ పొందవచ్చునని, గ్యాస్ సిలిండర్ పొందిన 48 గంటలలో లబ్ధిదారులకు సబ్సీడీ డిబిటి ద్వారా ప్రభుత్వంవారి ఖాతాలలో జమ చేస్తుందన్నారు. నవంబర్ 1వ తేదీన ఆయా నియోజకవర్గాలలో జిల్లాలో మంత్రులు,శాసనసభ్యులు, పంపిణీ చేస్తారని చెప్పారు. లబ్ధిదారులకు మొదటి సారి నవంబర్1 నుండి మార్చి2025 లోగా,రెండవసారి ఏప్రిల్ నుండి జూలైలోగా మూడవ సారి ఆగస్టు నుండి నవంబర్ లోగా గ్యాస్ సిలిండర్లు పొందవచ్చు నన్నారు. దీపం క్రింద 2 లక్షల 33వేల398 ఉజ్వల పథకం క్రింద 24వేల318మందికి. సి.ఎస్.ఆర్‌లో ఒక లక్ష 208 కనెక్షన్లు మిగిలిన వారు తెల్ల కార్డు కలిగిన వారు ఉన్నారని తెలిపారు.ఏవైనా సమస్యలు ఉంటే 1967 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదు చేయవచ్చునన్నారు. ఉచిత గ్యాస్ సిలిండర్ల కొరకు ఏ విధమైన దరఖాస్తులు చేయనవసరం లేదన్నారు. సాధారణ గ్యాస్ బుకింగ్ లాగా చేసుకోవాలన్నారు. క్రియాశీలకంగా ఉన్న ఎల్.పి.జి కనెక్షన్లు, ఆధార్ నెంబరు అనుసంధానం, తెల్ల రేషన్ కార్డు,ఇతర శాఖల డేటాబేస్ తో సరిపోలిన ఎల్.పి.జి కనెక్షన్ వారికి ఈ పథకం వర్తిస్తుందన్నారు. అర్హులైన లబ్ధి దారులందరికి ఫోన్ ద్వారా సమాచారం అందించడం జరిగిందన్నారు.ఈ కార్య క్రమంలో డీఎస్ఓ వెంకట రమణ పాల్గొన్నారు.

సాగరంలో దొంగల హల్చల్..!

విశాలాంధ్ర-అనంతసాగరం : అనంతసాగరం మండల కేంద్రంలో బుధవారం దొంగలు హల్చల్ చేశారు. తాళం వేసిన ఇళ్లే లక్ష్యంగా పెట్టుకున్న గుత్తితెలియని వ్యక్తులు దారి దోపిడీలకు పాల్పడుతున్నారు. రాత్రి సమయంలో పోలీసులు మండల కేంద్రంలోని పలు ప్రాంతాల్లో పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారని పసిగట్టిన దొంగలు పట్టపగలే దొంగతనాలకి పాల్పడుతున్నారని, కొన్ని రోజుల క్రితం మండల కేంద్రంలోని పలు ఆలయాలలో జరిగిన దొంగతనాలు మరువకముందే గుర్తు తెలియని వ్యక్తులు ఇలాంటి దారి దోపిడీలకు పాల్పడడంతొ ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. పోలీసులు తెలిపిన సమాచారం మేరకు మండల కేంద్రంలో దిగవుఊరిలో నివాసముంటున్న నాగిరెడ్డి అమరావతి ఇంటిలో గుర్తుతెలియని వ్యక్తులు బుధవారం దొంగతనానికి పాల్పడ్డారని తెలిపారు. ఆ మహిళ ఒక ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా పని చేస్తున్నారని పాఠశాలకు ఉదయం 9 గంటలకు ఇంటికి తాళం వేసుకుని బయలుదేరి సాయంత్రం నాలుగు గంటలకు తిరిగి ఇంటికి చేరుకున్నాక పగలగొట్టి ఉన్న ఇంటి తాళం బీరువా తాళాలను చూసి భయాందోలనకు గురై పోలీసులకు సమాచారం ఇచ్చారని తెలిపారు. దుండగులు మెయిన్ డోర్ తాళాలు పగలగొట్టి బెడ్రూమ్ లోకి వెళ్లి చెస్ట్ లాక్ పగలగొట్టి 30 గ్రాముల బంగారు ఆభరణాలను దొగిలిం చారని తెలిపారు. అలాగే స్థానిక లాల్బాగ్ వీధిలో షేక్ కాలేషా ఇంట్లో గుర్తు తెలియని

2

పర్యావరణ పరిరక్షణకు యువత నడుం బిగించాలి : సూర్యతేజ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: నెహ్రూ యువ కేంద్ర, కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్, వి.ఎస్.యు ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్, కృష్ణ చైతన్య డిగ్రీ కాలేజ్, నెల్లూరు నర్సింగ్ స్కూల్, జిజిహెచ్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం, గవర్నమెంట్ హాస్పిటల్‌లో దివాలి విత్ మై భారత్ కార్యక్రమంలో భాగంగా హాస్పిటల్ క్లీనింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా నెల్లూరు మున్సిపల్ కమిషనర్ సూర్యతేజ పాల్గొని మాట్లాడుతూ వాతావరణ, పర్యావరణ పరిరక్షణకు యువతీ యువకులు నడుంబిగించాల్సిన ఆవశ్యకత ఉన్నదని ఆయన అన్నారు. స్వచ్ఛభారత్ మీద అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్‌లో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించి ప్లాస్టిక్ నియంత్రణ మీద అవగాహన కల్పించడం జరిగింది. అలాగే ప్రతి వ్యర్థాలను పొడి, తడి, మెడికల్ వ్యర్థాలను వేరుచేసి పర్యావరణాన్ని కాపాడవలసిందిగా తెలియజేయడమైనది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నెహ్రూ యువ కేంద్ర యూత్ ఆఫీసర్ ఏ మహేంద్ర రెడ్డి మాట్లాడుతూ దివాలి విత్ మై భారత్ దేశం మొత్తం జరుపుకుంటుందని, యువతలో సేవా భావాన్ని, దేశభక్తిని పెంపొందించడానికి ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలియజేశారు. అనంతరం హాస్పిటల్ ప్రాంగణంలోని చెత్తాచెదారం ప్లాస్టిక్ వ్యర్థాలను క్లీన్ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిజిహెచ్ సూపరిండిండెంట్ సిద్దా నాయక్, సెట్నెల్ సీఈవో బి.శ్రీనివాసులు, డా.సుబ్బారెడ్డి, డా. షేక్ మస్తాన్ బాషా, రూడ్స్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ షేక్ రసూల్, వి. హెచ్.పి జిల్లా నాయకులు శాఖవరపు వేణుగోపాల్, గోరంట్ల శేషయ్య, వివిధ నర్సింగ్ స్కూల్ స్టూడెంట్స్, ఎన్ వై కే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కిడ్నాప్ అయిన బాలున్ని 24 గంటల లోపే చేధించిన పోలీసులు..!

నలుగురు ముద్దాయిల్ని కోర్టుకు హాజరపరిచిన పోలీసులు..!

విశాలాంధ్ర- కావలి: కావలి వెంగళరావు నగర్ కి చెందిన పల్లపు రాజేశ్వరి- సూర్యనారాయణ కుమారుడు తేజ అను సంవత్సరం మూడు నెలల బాబును ఉయ్యల్లో నుంచి గుర్తుతెలియని వ్యక్తులు అప్పగించడంతో బాలుడు తల్లిదండ్రులు టూ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేయటం అందరికి తెలిసిన విషయమే. 24 గంటల్లోనే కిడ్నాప్ గురైన బాలుడి ఆచూకీని కనుక్కొని క్షేమంగా తల్లికి డి.ఎస్.పి వి శ్రీధర్ ఆధ్వర్యంలో అప్పగించడం జరిగింది. ఈ విషయంపై బుధవారం కావలి డిఎస్పీ కార్యాలయంలో డిఎస్పి పి శ్రీధర్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో అదుపులో ఉన్న ముద్దాయిలను విలేకరుల ముందు చూపించి కోర్టుకు హాజరపరిచారు. ఈ సందర్భంగా డిఎస్పి శ్రీధర్ మాట్లాడుతూ వెంగళరావు నగర్ చెందిన పల్లపు రాజేశ్వరి తన 14 బాబు తేజ తో కలిసి వెంగళరావు నగర్ నందు బాడిగ ఇంట్లో నివాసం ఉన్నట్లు తెలిపారు. ఆమె భర్త బేల్దారి పనుల నిమిత్తం పది రోజుల క్రితం హైదరాబాద్ వెళ్ళినట్లు తెలిపారు. 28వ తేదీ మధ్యాహ్నం 2.30 గంటల ప్రాంతంలో ఉయ్యాల్లో నిద్రిస్తున్న తన బాబును గుర్తుతెలియని వ్యక్తులు తీసుకొని పోయినట్లు రాజేశ్వరి ఫిర్యాదు చేయటం జరిగింది. ఈ ఫిర్యాదు మేరకు టూ టౌన్ ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. నెల్లూరు జిల్లా ఎస్పీ జి కృష్ణ కాంత్ ఆదేశాల మేరకు నెల్లూరు ఎస్ బి డిఎస్పి, నెల్లూరు రూరల్ డిఎస్పి మరియు కావలి డిఎస్పి పర్యవేక్షణలో కావలి టూ టౌన్ సిఐ ఎస్ఐలు మరియు సిబ్బంది కావలి వన్ టౌన్ సిఐ ఎస్ఐ సుమన్ మరియు సిబ్బంది కావలి రూరల్ సీఐ ఎస్సై తిరుమల్ రెడ్డి మరియు సిబ్బంది కావలి రూరల్ సర్కిల్ సీఐ బిట్రగుంట ఎస్సై భోజ్య నాయక్ మరియు సిబ్బంది నాలుగు టీములుగా ఏర్పడి కిడ్నప్ అయినా 24 గంటల లోపే బాలుడిని అపహరించిన ముద్దాయిలను 29వ తేదీ రాత్రి 7:30 గంటలకు కందుకూరు

గ్రామ శివార్లో పట్టుకుని వారి వద్ద నుండి బాబును కాపాడి బాబు తల్లిదండ్రులకు అప్పగించడం జరిగింది. అదుపులో తీసుకున్న ముద్దాయిలను విచారించగా స్వరూప తనకు గతంలో పరిచయం అయినా ఉపేంద్ర అను అతను లేనందున పెంచుకొనుట కోసం పిల్లలు కావాలని స్వరూపను అడగడంతో స్వరూప డబ్బులు కోసం బాబును కిడ్నాప్ చేసి వింజమూర్‌కు చెందిన ఉపేంద్రకు రూ.1,10,000కు బాబును అమ్మినట్లు తెలిపారన్నారు. ముద్దాయిలను అరెస్టు చేసి బుధవారం కోర్టుకు హాజరు పరుస్తున్నట్లు తెలిపారు. బాబును 24 గంటల్లో చేదించిన కేసులో సహకరించిన నాలుగు పోలీసు బృందాలను కావలి డి.ఎస్.పి పి శ్రీధర్ ప్రత్యేకంగా అభినందించారు.

పోలీస్ అధికారులకు అభినందనలు

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లోనే కిడ్నాప్ అయి , తల్లిదండ్రుల వద్దకు బాలుడిని చేర్చడంలో పట్టుదల చిత్తశుద్ధి చూపిన జిల్లా ఎస్ పి నుండి కావాలి డీఎస్పీ , రెండవపట్టణ పోలీస్ వారికి కావలి ఉమన్ ఫోర్స్ హార్దికాభినందనలు తెలిపారు. "పట్టుబడితే

2

సాగరంలో దొంగల హల్చల్..!

(మొదటి పేజీ తరువాయి)

వ్యక్తులు తాళాలు పోగొట్టడానికి ప్రయత్నిస్తున్నప్పుడు ఆ శబ్దాలకు ఇంటిలో మహిళలు విని కేకలు వేయగా ఇంటి గోడదూకి పారిపోయారని వాపోయారు. అనంతరం స్థానిక మండలంలో తనిఖీలు చేస్తామని గుర్తుతెలియని వ్యక్తులు ఎవరైనా కనిపిస్తే పోలీస్ వారికి సమాచారం అందించాలని, ప్రజలు ఎలాంటి భయాందోళన గురి కావాల్సిన అవసరంలేదని స్థానిక పోలీసులు తెలిపారు.

పనిచేయని సిసి కెమెరాలు : మండల కేంద్రంలో కాలనీలు ప్రధాన రహదారులలో నెలకొల్పిన సీసీ కెమెరాలు నిర్వహణ పూర్తిగా గాలికి వదిలేసారని, పలు కెమెరాలు పనిచేయని పరిస్థితిలో ఉండడంతో దుండగులను గుర్తించే అవకాశం లేకుండాపోయిందని గ్రామ ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా సీసీ కెమెరాలు పై దృష్టి సారించాలని పోలీసువారికి కోరుతున్నారు.

24 గంటల లోపే చేధించిన పోలీసులు..!

(మొదటి పేజీ తరువాయి)

తాము సాధించలేనిది ఏదీ ఉండదని " పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో" ఈ ఘటనతో కావలి పోలీస్ వారు నిరూపించారు రెండు రోజుల క్రితం వెంగళరావునగర్‌లో ఊయలలో నిద్రిస్తున్న 14 నెలల బాలుడు కిడ్నాప్ దురంతం విని కావలి ప్రజలు, ముఖ్యంగా పసిబిడ్డల తల్లులు భయాందోళనకు గురయ్యారు . కిడ్నాప్ అయిన తమబిడ్డ కోసం తల్లిదండ్రులు నిద్రాహారాలు మాని దుఖంలో మునిగిపోయారు. కానీ ,ఫిర్యాదు అందినప్పటి నుండి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపకరించుకుని డీఎస్పీ సహకారంతో రెండవ పట్టణ పోలీసులు చేసిన కృషి ఫలితంగా సీసీ కెమెరా పుటేజ్ సాయంతో కిడ్నాప్ చేసిన మహిళను చూచి ,ఆమె ఆచూకీని తెల్సుకుని ,సాక్షాత్తు కావలి శాసనసభ్యులు, జిల్లా ఎస్పిల ప్రత్యేక కృషి శ్రద్ధలతో మార్కాపురం చేరిన నిందిత మహిళను బాలునితో సహా పట్టితెచ్చి అప్పగించి, బాలుని తల్లిదండ్రుల దుఖాన్ని తీర్చిన ప్రతి నేతకు, అధికారులకు అభినందనలు ప్రతి వీధి నివాసులు ఖర్చులు పెంచుకుని ,సీసీ కెమేరాలను ఏర్పాటుచేసుకోవడం అవసరం ఇది ఎలాంటి నేరాలైనా జరిగినప్పుడు నిందితులను పట్టించడంలో ఎంతో మేలు చేస్తుంది. బిడ్డలను నిత్యం తల్లిదండ్రులు కాపాడుకోవడంలో తమవంతు కూడా జాగ్రత్తలు తీసుకోవడంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి.

దీపావళి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ డాక్టర్ శ్రీకాంత్

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కందుకూరు, తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ, కుప్పం నియోజకవర్గ సమన్వయకర్తల చైర్మన్ ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాల దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీ లక్ష్మీ దేవి అనుగ్రహంతో ఆయురారోగ్యాలతో, సుఖసంపదలతో ఉండాలని ఆయన అన్నారు. భక్తిశ్రద్ధలతో ప్రతి ఒక్కరూ దీపావళి పండుగ చేసుకోవాలని, బాణసంచా కాల్చేటప్పుడు ప్రతి ఒక్కళు ్ళ జాగ్రత్తలు పాటిస్తూ దీపాల పండుగను ఆనందాల మధ్య కుటుంబ సభ్యులకు జరుపుకోవాలని ఎమ్మెల్సీ శ్రీకాంత్ సూచించారు. దీపావళి పర్వదిన సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్ లను అందజేయడం మహిళల జీవితాల్లో ఈ దీపావళి పండుగ కొత్త కాంతులను నింపుతుంది అని అన్నారు.

రాష్ట్ర ప్రజలందరికీదీపావళి శుభాకాంక్షలు- మంత్రి ఆనం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: దేవాదాయ,ధర్మాదాయ శాఖ మంత్రిఆనంరామనారాయణరెడ్డి రాష్ట్ర ప్రజలందరికీదీపావళి శుభాకాంక్షలు తెలిపారు.ఈ దీపావళి ప్రజల జీవితాల్లో కోటి కాంతులు నింపాలని ఆనం రామనారాయణ రెడ్డి ఆకాంక్షించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి చిహ్నంగాచీకటిని పారద్రోలుతూ వెలుగులు తెచ్చే పండుగగా, దుష్ట శక్తులపై దైవశక్తి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే దీపావళి ప్రతి ఇంటా ఆనందాలను, సిరులను కురిపించాలని మంత్రి ఆకాంక్షించారు.దీపావళి జ్ఞాన జ్యోతులతో రాష్ట్రం మరింత ప్రకాశవంతం కావాలని ఆ పరంజ్యోతిని ప్రార్థిస్తున్నట్లు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చెప్పారు.

రాష్ట్ర ప్రజలకు దీపావళి శుభ్షాంక్షలు : మంత్రి నారాయణ

విశాలాంధ్ర బ్యూరోనెల్లూరు : చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక దీపావళి అని రాష్ట్రంలోని ప్రజలందరికీ రాష్ట్ర పురపాలక, పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. దీపావళి దివ్యకాంతులతో ప్రతి ఇంటా సుఖ సంతోషాలు, సిరి సంపదలు, సౌభాగ్యం, సమృద్ధి, స్నేహం వెల్లి విరియాలని ప్రజలందరిపై ఆ మహాలక్ష్మి అమ్మవారి కటాక్షం మెండుగా ఉండాలని మంత్రి ఆకాంక్షించారు. అభివృద్ధి వెలుగులతో రాష్ట్రం సుభిక్షంగా వర్ధిల్లాలని వనారాయణ ఆకాంక్షించారు.

దీపావళి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే ఇంటూరి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కందుకూరు శాసన సభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు నియోజకవర్గ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలియ జేశారు. దీపావళి పండుగ ప్రతి ఒక్కళ్ళు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆయన అన్నారు. బాణసంచా కాల్చే సమయంలో జాగ్రత్తలు పాటిస్తూ దీపావళి పండగ ఆనందాల మధ్య జరుపుకోవాలని సూచించారు.చీకటి పై వెలుగు, చెడుపై మంచి, అజ్ఞానంపై జ్ఞానం, దుష్టశక్తులపై దైవశక్తి సాధించిన విజయాలకు ప్రతీకగా జరుపుకునే పండుగ దీపావళి.. ప్రజల జీవితాల్లో ఆనంద కాంతులు నింపాలని, తెలుగు ప్రజలందరికీ సకల శుభాలు, సంపదలు, సౌభాగ్యాలు, విజయాలు కలగాలని దివ్య వెలుగులో ప్రతి కుటుంబ సుఖసంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆకాంక్షించారు..

ఐలవ్ కావలి కావ్య కృష్ణారెడ్డి సెల్ఫీ పాయింట్ అనటం సముచితం : మంత్రి ఆనం

44

విశాలాంధ్ర -కావలి: రాష్ట్ర దేవదయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి బుధవారం కావలి ఐ లవ్ కావలి సెల్ఫీ పాయింట్ సందర్శించారు. ముందుగా కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి రాష్ట్ర మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని సాధారణంగా ఆహ్వానించి పుష్పగుచ్చు అందజేసి దుస్సాలువాలుతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఐ లవ్ కావాలి సెల్ఫీ పాయింట్ దగ్గరికి మంత్రి రాం నారాయణరెడ్డి తో కలిసి వచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ కావలి నియోజకవర్గం ప్రజలు ఒక మంచి నాయకుడిని ఎన్నుకోటంలో రాష్ట్రంలోనే ముందుంటారని అన్నారు. ముఖ్యంగా కావ్య కృష్ణారెడ్డి రాజకీయంగా కష్టపడి ఈ స్థాయికి రావడంలో ఎంతో కృషి ఉందన్నారు. గతంలో జలదంకి మండల అధ్యక్షుడుగా ఎన్నుకునే ప్రయత్నంలో కావ్య కృష్ణారెడ్డికి మద్దతుగా నిలబడి ఆయన మండల అధ్యక్షుడిగా ఉండటానికి విశేష కృషి చేయడం జరిగింది అన్నారు. చిన్న స్థాయి నుంచి కావలి శాసనసభ్యులుగా ఎదగడంలో కావ్య కృష్ణారెడ్డి కృషి ఎంతో ఉందన్నారు. ఇది రాత్రి రాత్రి వచ్చిన విజయం కాదన్నారు. ఎంతో కష్టపడితేనే ఈ స్థాయికి కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి రావటం జరిగిందన్నారు. ముఖ్యంగా కావలిలో ఐ లవ్ కావాలి అనే సెల్ఫీ పాయింట్ ను ఏర్పాటు చేసి కావలి ప్రజలకు స్ఫూర్తిదాయకమైన నేతగా నిలిచారన్నారు. స్వతంత్ర సమరయోధులు చిత్రాలను సెల్ఫీ పాయింట్ లో ఏర్పాటుచేసి ముందు తరానికి స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నారు. కావలి నియోజక వర్గంలోని ప్రజల్లో జాతీయ వాదం పెంపొందించడానికి ఈ సెల్ఫీ పాయింట్ ఎంతో దోహదం చేస్తుందన్నారు . కావ్య కృష్ణారెడ్డి ప్రజలలో పుట్టిన నాయకుడని కొనియాడారు. ఈరోజు నుంచి ఐ లవ్ కావలి సెల్ఫీ

VASTU HOUSING FINANCE

వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్
యూనిట్ 203 & 204, 2వ అంతస్తు, "ఏ" వింగ్, నవభారత్ ఎస్టేట్, జకారియా బందర్ రోడ్, సెవ్రి (పశ్చిమ), ముంబై 400015. మహారాష్ట్ర.
సిఐఎన్ నం.: U65922MH2005PLC272501

స్వాధీనత ప్రకటన (స్థిర ఆస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీ కన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్టు చట్టం -2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు-2002 నిబంధన 9తో చదివే సెక్షన్ 13(12) కింద అతనికి సంక్రమించిన అధికారాలను ఉపయోగించి **వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్** అధీకృత అధికారిగా ఈ దిగువ సంతకందారు, **రుణగ్రహీత శ్రీ/శ్రీమతి గండవరపు శశికుమార్‌రెడ్డి (రుణగ్రహీత), శ్రీ/శ్రీమతి ఆదిరెడ్డి శ్రీలక్ష్మి (సహ-రుణ గ్రహీత)** లకు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల్లోగా డిమాండ్ నోటీసులో పేర్కొన్నట్లుగా అక్కౌంట్ నంబరు LP0000000079064 లో బకాయిన పడిన మొత్తం **15-జులై-24** నాటికి **రూ.1145975/- (పదకొండు లక్షల నలభై ఐదు వేల తొమ్మిది వందల డెబ్బైఐదు రూపాయలు మాత్రమే)** లను దానిపై వడ్డీ, వ్యయాలు మొదలైనవాటితో చెల్లించవలసిందిగా విజ్ఞప్తి చేస్తూ **20-జులై-2024** న డిమాండ్ నోటీసులు జారీ చేయ డమైనది.
రుణగ్రహీతలు బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున పైన పేర్కొన్న చట్ట నిబంధనల్లో నిబంధనలతో చదివే సెక్షన్ 13(4) క్రింద నాకు సంక్రమించిన అధికారాలను వినియోగించి ఈ కింద వివరించబడిన ఆస్తిని దిగువ సంతకందారు **26 అక్టోబరు, 2024** న లాంఛనప్రాయంగా స్వాధీన చేసుకున్నట్లు రుణగ్రహీత, హామీదారు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూ ఇవ్వడమైనది. ఈ ఆస్తితో ఎటువంటి లావాదేవీలు నెరపరాదని, ఈ ఆస్తితో ఏవైనా లావాదేవీలు **రూ.1145975/- (పదకొండు లక్షల నలభై ఐదు వేల తొమ్మిది వందల డెబ్బైఐదు రూపాయలు మాత్రమే)** మరియు దానిపై వడ్డీ, వ్యయాలు మొదలైన వాటి కొరకు **వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ (నెల్లూరు బ్రాంచ్)** చార్జికి లోబడి వుండునని ప్రత్యేకించి రుణగ్రహీత. హామీదారు మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

స్థిర ఆస్తి వివరాలు

ఆంధ్రప్రదేశ్-524344, నెల్లూరు, ముత్తుకూరు గ్రామం, గ్రామ పంచాయతీ మరియు మండలం, గొల్ల వీధి, పాత అసెస్మెంట్ నం.లు 483 మరియు 417, డోర్ నం.2-213, వార్డునం.2, సర్వే నం.287/1.

తేదీ: 31.10.2024 అధీకృత అధికారి,
ప్రదేశము: నెల్లూరు వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్

రాష్ట్ర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు అద్దంకి ప్రభాకర్ శివ

విశాలాంధ్ర -కావలి :అద్దంకి ప్రభాకర్ (శివఊలినియోజకవర్గ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. దీపావళి పండుగ ప్రతి ఒక్కళ్ళు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆయన అన్నారు. బాణసంచా కాల్చే సమయంలో జాగ్రత్తలు పాటిస్తూ దీపావళి పండగ ఆనందాల మధ్య జరుపుకోవాలని సూచించారు.చీకటి పై వెలుగు, చెడుపై మంచి, అజ్ఞానంపై జ్ఞానం, దుష్టశక్తులపై దైవశక్తి సాధించిన విజయాలకు ప్రతీకగా జరుపుకునే పండుగ దీపావళి..

గ్రామ పంచాయతీ కార్యాలయం, ఉదయగిరి, శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

ఆర్‌ఓసి నెం. 54/2024 తేది: 31-10-2024

వేలం ప్రకటన

శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఉదయగిరి మండలం, ఉదయగిరి గ్రామ పంచాయతీకి చెందిన ఈ క్రింది షెడ్యూలులో కనపరచిన మార్కెట్ రూములు వేలం తేది 01.11.2024 శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు బహిరంగ వేలం నిర్వహించుచున్నాము. ఆసక్తి కలిగిన వారు వేలం ధరావత్తు చెల్లించి వేలంలో పాల్గొనవలసినదిగా కోరడమైనది.

వ.నెం.	వేలం వివరములు	నిర్ణయించిన మద్దతు ధర ఒక(1) సంవత్సరానికి ఒక్కింటికి	కాలపరమితి 01-11-2024 నుండి 31-10-2025	వేలం ధరావత్తు
షెడ్యూలు1	మార్కెట్‌లో దక్షిణవైపు రూమునెం.1	రూ.65,000-00	01.11.2024 నుండి 31.10.2025	రూ.10,000
	మార్కెట్‌లో దక్షిణవైపు రూము నెం.2	రూ.55,000-00	01.11.2024 నుండి 31.10.2025	రూ.10,000
	మార్కెట్‌లో దక్షిణవైపు రూము నెం.3	రూ.25,000-00	01.11.2024 నుండి 31.10.2025	రూ.10,000
	మార్కెట్‌లో దక్షిణవైపు రూము నెం.4	రూ.20,000-00	01.11.2024 నుండి 31.10.2025	రూ.10,000
	మార్కెట్‌లో దక్షిణవైపు రూము నెం.5	రూ.10,000-00	01.11.2024 నుండి 31.10.2025	రూ.10,000
	మార్కెట్‌లో ఉత్తరంవైపురూము నెం.1	రూ.65,000-00	01.11.2024 నుండి 31.10.2025	రూ.10,000
	మార్కెట్‌లో ఉత్తరంవైపురూము నెం.2	రూ.52,000-00	01.11.2024 నుండి 31.10.2025	రూ.10,000
	మార్కెట్‌లో ఉత్తరంవైపురూము నెం.3	రూ.26,000-00	01.11.2024 నుండి 31.10.2025	రూ.10,000
	మార్కెట్‌లో ఉత్తరంవైపురూము నెం.4	రూ.20,000-00	01.11.2024 నుండి 31.10.2025	రూ.10,000
	మార్కెట్‌లో ఉత్తరంవైపురూము నెం.5	రూ.10,000-00	01.11.2024 నుండి 31.10.2025	రూ.10,000
	ప్రయివేటు వాహనాలు	రూ.35,000-00		
	మాంసం మార్కెట్	రూ.36,000-00		
	కూరగాయల మార్కెట్	రూ.34,000-00		

గమనిక: పై తెలుపబడిన వేలము అదే రోజు తేది యందు అనివార్యకారణము వలన ప్రభుత్వ సెలవు దినముగా ప్రకటించినయెడల మరుసటికి వాయిదా వేయబడునని వేలము రద్దు చేసే అధికారము పంచాయతీ కార్యదర్శికి కలదు. రూముల బకాయిలు కలవారు బకాయి మొత్తం కట్టిన తరువాత మాత్రమే వేలంపాటలో పాల్గొనుటకు అర్హులు.

సం/- షేక్ కరిముల్లా, పంచాయతీ కార్యదర్శి, ఉదయగిరి గ్రామ పంచాయతీ, ఉదయగిరి మం॥, శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా.

HINDUJA HOUSING FINANCE

హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
కార్పొరేట్ కార్యాలయం: 167-169, 2వ అంతస్తు, అన్నాసలై, సైదాపేట్, చెన్నై-600 015, తమిళనాడు, ఇండియా
www.hindujahousingfinanace.com, బ్రాంచ్ కార్యాలయం: 51/12-12-ఇ3,
2వ అంతస్తు, తిలక్‌నగర్, రెవిన్యూ కాలనీ, వార్డ్ నం.51, విద్యుత్ భవన్ ఎదుట, ఆంధ్రాబ్యాంక్ పైన, కర్నూలు-518002

అనుబంధం-4 **స్వాధీనత ప్రకటన** (స్థిర ఆస్తి కొరకు)

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా.. **హిందుజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రికనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (యాక్ట్ నం.54 ఆఫ్ 2002) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002, నిబంధన 3తో చదివే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి నోటీసులో ప్రస్తావించిన బకాయి మొత్తాన్ని సదరు నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసిందిగా కింద ప్రస్తావించిన రుణగ్రహీత(లు) / హామీదారు(లు) లకు పిలుపు నిస్తూ అధీకృత అధికారి ద్వారా డిమాండ్ నోటీసు(లు) జారీ చేయడమైనది. రుణగ్రహీత/లు/హామీదారు/లు బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 యొక్క నిబంధన 8తో చదివే చట్టం యొక్క సెక్షన్ 13 లోని ఉప సెక్షన్ (4) కింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించి ఈ కింద వివరించబడిన ఆస్తులను దిగువ సంతకందారు **భౌతికంగా స్వాధీనం** చేసుకున్నట్లు రుణగ్రహీత(లు) / హామీదారు(లు) మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

వ. సం.	రుణగ్రహీత(లు)/హామీదారు(లు) పేరు	మొత్తం బకాయి	డిమాండ్ నోటీసు తేదీ	స్వాధీనత తేదీ
1	**1. శ్రీమతి పల్లేటి కృష్ణవేణి, భర్త శ్రీ పల్లేటి సుబ్బయ్య (రుణగ్రహీత),** ఆర్/ఓ. డోర్ నం.2-2-16, భరత్ నగర్ వీధి, నాయుడుపేట పోస్ట్, నెల్లూరు జిల్లా, ఏపి-524126. **2. శ్రీ పల్లేటి సుబ్బయ్య, తండ్రి పల్లేటి వెంకటప్పలనాయుడు (సహ-రుణగ్రహీత)** ఆర్/ఓ. డోర్ నం.2-2-16, భరత్ నగర్ వీధి, నాయుడుపేట పోస్ట్, నెల్లూరు జిల్లా, ఏపి-524126. అగ్రిమెంట్ నం: **AP/NLR/VERN/A000000017 & AP/NLR/NLOR/A000000059 & CO/CPC/CPOF/A000001786**	**రూ.61,27,742/-** (అరవై ఒక్క లక్షల ఇరవై ఏడు వేల ఏడు వందల నలభై రెండు రూపాయలు మాత్రమే)	**24/04/2024**	**28/10/2024**
	హామీగా పెట్టిన ఆస్తి వివరాలు (స్థిర ఆస్తి): శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, గూడూరు రెవెన్యూ జిల్లా, నాయుడుపేట ఉపజిల్లా, నాయుడుపేట మండలం, విన్నమల, మజరా, నాయుడుపేట గ్రామం, నాయుడుపేట గ్రామ పంచాయతీ, 2వ వార్డు, 2వ బ్లాక్, దండావారి వీధి, ఖాళీ స్థలం కలిగియున్న తూర్పు వైపు డోర్ నెం. 2-2-17, సర్వే నెం. 332/2. హద్దులు: (జి+1 ఆర్‌సిసి భవనం): తూర్పు : మదిరి రామ్ మోహన్ మరియు ఇతరుల ఇంటి గోడ, దాని ప్రక్కనే మరమ్మతులకు వదిలిన స్థలం వెడల్పాటి స్థలం - ఈ దిశలో 50 1/4 అడుగుల కొలత; దక్షిణం : చింతపట్ల చెంగమ నాయుడు స్థలం - ఈ దిశలో 23 1/4 అడుగుల కొలత, పడమర : కొంతవరకు ఉమ్మడి దారి మరియు మరియు మెంట కృష్ణారావు కాంపౌండ్ గోడ ఆనుకుకుని 1/2 అడుగుల వెడల్పు మరమ్మతులకు వదిలివేయబడిన స్థలం ఈ దిశలో 53 1/4 అడుగులు కొలత, ఉత్తరం: కృష్ణయ్య మరియు ఇతరుల స్థలం - ఈ దిశలో 29 1/2 అడుగులు కొలత, ఈ సరిహద్దులు మరియు కొలతల పరిధిలో 1365 చదరపు అడుగులు లేదా 18 అంకనాల 69 చదరపు అడుగులు లేదా 151.66 చదరపు గజాలు లేదా 127.40 చ.మీ.ల స్థలం. అందులోని అన్ని అనుభవ హక్కులతో సహా. ఈ సరిహద్దుల పరిధిలో 1632 చ.అ.లు లేదా 22 అంకణాల 48 చదరపు అడుగులు లేదా 181.33 చదరపు గజాల ప్యాసేజ్ స్థలం ఇందులో అవిభాజ్య 1/5వంతు వాటా కలిగిన 326.4 చదరపు అడుగులు లేదా 36.26 చదరపు గజాల ప్యాసేజ్ స్థలం. మొత్తం రెండు అంశాలు కలిపి అన్ని అనుభవ హక్కులతో పాటు 1982.4 చదరపు అడుగులు . లేదా 27.53 అంకణాలు లేదా 230.26 చదరపు గజాల విస్తీర్ణంలో ఖాళీ స్థలం.			

ఈ ఆస్తితో ఎటువంటి లావాదేవీలు నిర్వహించరాదని, ఈ ఆస్తితో ఏదేని లావాదేవీలు పైన పేర్కొన్న బకాయి మొత్తం మరియు దానిపై వడ్డీకి గాను హిందుజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ చార్జికి లోబడి వుంటాయని ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

ప్రదేశము : కర్నూలు, తేదీ : 31.10.2024 సం/- (అధీకృత అధికారి), హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరపున

చలంచర్ల రోడ్డు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే

సిరిపురం క్రాస్ రోడ్ టూ చలంచర్ల తారురోడ్డు పనులు

విశాలాంధ్ర- కావలి రూరల్: కావలి నియోజకవర్గంలో అభివృద్ధి పనులు శర వేగంగా జరుగుతున్నాయి. ప్రస్తుతం కావలి శాసనసభ్యులుగా గెలిచిన కావ్య కృష్ణారెడ్డి కావలి నియోజకవర్గ అభివృద్ధిలో తనదైన శైలిలో పరుగులు పెట్టిస్తున్నారు. ప్రజా ఆమోదం పొందుతూ కావలి అభివృద్ధికి బాటలు వేస్తున్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి యుద్ధ ప్రాతిపదికన చలంచర్ల తారు రోడ్ ప్రారంభ పనులకు క్లాప్ కొట్టి రోడ్డు పనులను ప్రారంభించారు. కావలి మండలం చలంచర్ల పంచాయతీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సునీల్ ఆధ్వర్యంలో మంగళవారం సిరిపురం క్రాస్ రోడ్ నుండి చలంచర్ల వరకు 6 కిలోమీటర్ల మేర తారురోడ్డు పనులు జరుగుతున్నాయి. సిరిపురం క్రాస్ రోడ్ నుండి చలంచర్ల వరకు తారు రోడ్డు పనులకు భూమి పూజ చేయడం జరిగింది. కూటమి ప్రభుత్వం రావడంతో కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి కావలి నియోజకవర్గం అభివృద్ధిలో భాగంగా సిరిపురం క్రాస్ రోడ్డు టు చలంచర్ల తారు రోడ్డును యుద్ధ ప్రాతిపదికన పనులు చేయాలని స్థానిక నాయకులను ఆదేశించారు. మంగళవారం ఎమ్మెల్యే ఆదేశాలపై తారు రోడ్డు పనులు ప్రారంభించారు. ఏఎంసీ గ్రాంట్ కింద రెండు కోట్ల 70లక్షల వ్యయంతో తారు రోడ్డు పనులకు నిధులను కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి మంజూరు చేయించారు. 1800 మీటర్లు వరకు సిరిపురం గ్రామంలో సిమెంట్ రోడ్డు వెయ్యాలని, మిగతాది అంతా తారు రోడ్డుగా రోడ్డు పనులు చేయుటకు నిర్వాహకులు తారు రోడ్డు పనులు మొదలుపెట్టారు.

వరిపంట నాటకాలపై రైతులకు అవగాహన

విశాలాంధ్ర -ముత్తుకూరు : మండలంలోని తాళ్లపూడి రైతు సేవా కేంద్రం లో పొలం పిలుస్తోంది కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆత్మ పిడి శివన్నారాయణ, ఇందుకూరుపేట ఏడి ఏ రాజ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శివన్నారాయణ మాట్లాడుతూ రబీ సీజన్‌కు అనుకూలమైనటువంటి వరి రకాలు, కాల పరిమితులను, నారుమడి యాజమాన్యం గురించి వివరించారు. రాజకుమార్ భూసార పరీక్ష ఫలితాల కార్డులను పంపిణీ చేసి ఫలితాలను విశ్లేషించారు. వీటి ప్రకారంగా ఎరువులను వాడుకోవాల్సి ఉంటుందని తెలియజేశారు.వరి నారుమళ్ళను పరిశీలించారు. నారుమడిలో సరైనటువంటి యాజమాన్య పద్ధతులను పాటించడం ద్వారా వరి నాటిన 25 నుంచి 30 రోజులు వరకు కూడా తెగుళ్లు పురుగుల బారిన పడకుండా పైరును కాపాడుకోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారిని జ్యోత్స్నారాణి, విఏ శ్రీను ఏఈఓ దేవరాజ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సోమిరెడ్డి ఆదేశాలతో పొలాలకు వెళ్లే దారి ఏర్పాటు

విశాలాంధ్ర: -మనుబోలు:సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆదేశాలతో చెర్లోపల్లిలో పొలాలకు వెళ్లే దారిని నాయకులు కార్యకర్తలు కలిసి ఏర్పాటు చేసుకున్నారు. చెరోపల్లి గ్రామంలో ఎమ్మెల్యే సోమిరెడ్డి ఆదేశాల మేరకు నాలుగు రోజులుగా పొలాలకు వెళ్లే దారిని, రెండు చెరువు కట్టలు శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో చెర్లోపల్లి టిడిపి నాయకులు కలికి వేణు రెడ్డి, పొన్నూరు అశోక్, కుమ్మూరు నవీన్,అల్లూరు సుమన్, కార్యకర్తలు: పొన్నూరు సురేష్, నారాయణ, వసంత్, పొన్నూరు హేమంత్, నారాయణ, రామశేషయ్య,ఇసనాక వంశీకృష్ణారెడ్డి, తాటిపర్తి రామయ్య,గుండు పాక వెంకటేష్ ,మావిళ్ల తేజ, చిల్లకూరు నరసింహ, దాసరి అనీల్, చుట్టు హేమంత్, భూతాటి మల్లి, చింతగింజల రమేష్, ఏలూరు ప్రతీప్, మాసు చెన్నయ్య, దాసరి మల్లి, దాసరి సుబ్బారావు, ఇజ్జగిరి వెంకటేశ్వర్లు, నలుబోలు శీను, ఎమ్మెల్యే సోమిరెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

మత్స్యకారులు ఆర్థికంగా పురోగతి సాధించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

జిల్లా మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ ఎం నాగేశ్వరావు

విశాలాంధ్ర- కావలి రూరల్: మత్స్యకారులు అన్ని రంగాల్లో ఆర్థికంగా పురోగతి సాధించాలనే లక్ష్యంతో ప్రభుత్వము వారికి ఆర్థిక స్వలంబన కోసం బ్యాంకుల ద్వారా సబ్సిడీపై రుణాలను మంజూరు చేసేందుకు కృషి చేస్తుందని నెల్లూరు జిల్లా మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ ఎం నాగేశ్వరరావు తెలిపారు. బుధవారం కావలి మండల పరిషత్ కార్యాలయంలో నెల్లూరు జిల్లా మత్స్య శాఖ జాయింట్ డైరెక్టర్ ఎం నాగేశ్వరరావు అధ్యక్షతన విలేకరుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి లీడ్ బ్యాంకు మేనేజర్ టీఎస్ ప్రదీప్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా మత్స్య శాఖ జాయింట్ డైరెక్టర్ ఎం.నాగేశ్వరావు మాట్లాడుతూ మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లేందుకు బోట్లు కొనేందుకు బ్యాంకుల ద్వారా రుణాలు ఇచ్చే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. వ్యక్తిగత రుణాలను గ్రూప్ రుణాలను, సొసైటీ రుణాలు ఇచ్చేందుకు బ్యాంకులు సిద్ధంగా ఉన్నాయని ఆయన తెలిపారు. కోటి 20 లక్షలు రుణాలు వ్యక్తిగతంగానైన, లేక నలుగురు అంతకన్నా ఎక్కువ మంది గ్రూపుగా చేరి రుణాలు పొందవచ్చునన్నారు. జనరల్ కేటగిరీ కింద ప్రభుత్వము 40% సబ్సిడీ ఇస్తుందన్నారు. అదేవిధంగా ఎస్సీ కేటగిరి కింద 60% సబ్సిడీ ప్రభుత్వం ఇస్తుందన్నారు. ఈ అవకాశాన్ని మత్స్యకారులందరూ సద్విని తీసుకొని బ్యాంకుల ద్వారా సబ్సిడీ రుణాలను పొంది ఆర్థిక పురోగతికి ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కావలి మత్యశాఖ ఏడి ఎస్ శ్రీనివాసులు, ఎఫ్ డి ఓ లక్ష్మణ్ నాయక్ , మత్స్యకారులు పాల్గొన్నారు.

చెట్ల కింద సరస్వతీ పుత్రులు చదువులు..!

శిథిల వ్యవస్థలో పాఠశాల భవనం

పేపాలవారిపాలెంలో ప్రైమరీ స్కూల్ దుస్థితి ఇది..

విశాలాంధ్ర- కావలి రూరల్: కావలి మండలం చలంచర్ల పంచాయతీ పేపాలవారిపాలెం గ్రామంలో ఉన్న మండల పరిషత్ ప్రైమరీ పాఠశాల శిథిల వ్యవస్థకు చేరి కూల్ ఎందుకు సిద్ధంగా ఉంది. ఈ పాఠశాలను 1979 వ సంవత్సరంలో నిర్మించారు. నాలుగు దశాబ్దాల నుండి పాఠశాల ఎంతోమంది విద్యార్థులకు విద్య నిలయంగా సేవలందించింది. కానీ ప్రస్తుతం ఆ పాఠశాల పూర్తిగా దెబ్బతిని కూలెందుకు సిద్ధంగా ఉంది. ఆ పాఠశాలలో 13 మంది విద్యార్థులు చదువుతున్నారు. ఉపాధ్యాయులు ఒకరు మాత్రమే విద్య బోధన చేస్తున్నారు. కానీ విద్యార్థులు ఆరుబయట చెట్ల కింద చదువుకోవాల్సిన దుస్థితి ఆ పాఠశాలలో నెలకొంది. ఒకపక్క పాములు భయంతో చిన్నారులు చదువును అభ్యసించడానికి ఇబ్బంది పడుతున్నారు. బిక్కుబిక్కుమంటూ చదువుకుంటూ చిన్నారులు కాలం గడుపుతున్నారు. ఆ పాఠశాలకు ప్రహరీ గోడ లేకపోవడంతో ప్రక్కన ఉన్న మురుగు చెత్తాచెదరాలతో నిండి ఉండటంతో పాములు పాఠశాల ఆవరణలోకి వస్తున్నాయని ఉపాధ్యాయులు, విద్యార్థులు చెప్తున్నారు. గత్యంతరం లేక ఆరుబయట ఉన్న చెట్ల కింద చిన్నారులు చదువుకోవాల్సిన దుస్థితి నెలకొంది. బిడ్డలను పాఠశాలకు పంపించి ఇంటికి తిరిగి వచ్చేంతవరకు విద్యార్థులు తల్లిదండ్రులు బిక్కుబిక్కుమంటూ ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొంది. ఎంతోమంది పాలకులు వస్తున్నారు పోతున్నారు తప్ప శిథిలా వ్యవస్థలో ఉన్న పాఠశాలను పడగొట్టి కొత్త పాఠశాల భవన నిర్మాణం చేపట్టడంలో ఆలసత్వం వహిస్తున్నారు. కనీసం విద్యార్థులకు మౌలిక వసతులు ఆ పాఠశాలలో లేకపోవడంతో విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. మంచినీటి సదుపాయం, మరుగుదొడ్లు లేక ఒక విద్యార్థులు ఇటు ఉపాధ్యాయులు నరకయాతన అనుభవిస్తున్నారు. నాడు నేడు కార్యక్రమం ద్వారా పాఠశాలలు రూపు రేఖలు మారుస్తామని గత ప్రభుత్వంలో స్వయాన మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి హామీ ఇచ్చేరే కాని, నిబంధనలను అమలు చేయడంలో ఆచరణకు వచ్చేసరికి శూన్యం గానే కనిపిస్తుంది. నాడు నేడు పథకంలో పేపలవారిపాలెం పాఠశాల జాబితా లిస్టులో లేకపోవడం గమనార్హం. ఏది ఏమైనా పాఠశాల ఉన్నతాధికారులు స్పందించి శిథిల వ్యవస్థలో ఉన్న పాఠశాల భవనాన్ని కూల్చేసి నూతన భవన నిర్మాణం చేపట్టి విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేయాలని విద్యార్థులు తల్లిదండ్రులు గ్రామస్తులు వేడుకుంటున్నారు.

టపాసులు దుకాణదారులు నిబంధనలు పాటించాలి: ఎస్ఐ రాకేష్

విశాలాంధ్ర-మనుబోలు: టపాసుల దుకాణదారులు నిబంధనలు పాటించాలని ఎస్సై రాకేష్ పిలుపునిచ్చారు.బుధవారం ఆయన మనుబోలు పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనుబోలు లో నాలుగు టపాసుల దుకాణాలకు అనుమతులు ఇచ్చామని ,అదే విధంగా బద్దివోలు లో ఒక టపాసుల దుకాణం కు అనుమతులు ఇచ్చామని తెలిపారు. మనుబోలు ఫైర్, రెవిన్యూ ,పోలీస్ శాఖల వారు ఆయా దుకాణాలను పరిశీలించి అనుమతులు ఇచ్చామని తెలిపారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నారులు దీపావళి సందర్భంగా పెద్దపెద్ద పేలుడుకు దూరంగా ఉండాలని సూచించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు మండలం లో జరగకుండా చర్యలు చేపట్టామని అన్నారు. టపాసులు ధరలు కచ్చితంగా నిబంధనలు పాటించాలని సూచించారు. ఎక్కడైనా అనుమతులు లేకుండా టపాసాల దుకాణం నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని అన్నారు. అనంతరం మనుబోలు మండల ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.సంతోషంగా దీపావళి పండుగను జరుపుకోవాలని కోరారు.

వెంకన్నపాలెంలో పొలం పిలుస్తుంది

విశాలాంధ్ర -మనుబోలు: మండలంలోని వెంకన్నపాలెం గ్రామంలో బుధవారం వ్యవసాయశాఖ పొలంపిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి సత్యవవాణి మాట్లాడుతూ రైతులు వారి విత్తనాలు నారు పోసేటపుడు విత్తనశుద్ధి ఖచ్చితంగా సూడోమోనస్, క్యాబేండిజాం, భావిస్టిన్ పొడి తోటి విత్తన శుద్ధి చేసి నరుపోసుకోవాలన్నారు. రైతులకు కావలసవిత్తనాలు ఎరువులు ఎటువంటి కొరతలేకుండా అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడీఏలు నర్సజిరావు, శివనాయక్, మండల వ్యవసాయాధికారి జహీర్,తదితరులు పాల్గొన్నారు.

శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డిని కలిసిన సిఐ గిరిబాబు

విశాలాంధ్ర- కావలి:కావలి రెండవ పట్టణ సిఐ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన గిరిబాబు కావలి శాసన సభ్యులు కావ్య క్రిష్ణారెడ్డిని ఎమ్మెల్యే కార్యాలయంలో బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేశారు. అసాంఘిక కార్యక్రమాలకు అడ్డుకట్ట వెయ్యాలని, శాంతి భద్రతలను కాపాడాలని సిఐ గిరిబాబును ఎమ్మెల్యే కోరారు.

ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు బాధితులను ఆదుకోవాలి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: ప్రభుత్వంతో పాటు ప్రజలు స్వచ్ఛంద సంస్థలు కూడా బాధితులను ఆదుకోవాలని నెల్లూరు సెట్నాల్ సిఈఓ శ్రీనివాసరావు అన్నారు. కొండాయపాలెం అబైండింగ్ హెూప్ ట్రస్ట్ నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో సలహా ఇవ్వడం తేలక అని సహాయం చేయడం కష్టమని అన్నారు.ట్రస్ట్ చైర్మన్ నిర్మల్ కుమార్ గత మూడు సంవత్సరాల నుంచి ఒక ఒకరికి 1500 రూపాయల విలువైన న్యూట్రిషన్ ఫుడ్ పాకెట్లను 200 మందికి పైన అందజేయడం అభినందనీయమన్నారు.ప్రభుత్వం విలువైన మందుల అందించడం జరుగుతుందని అయితే బలవర్ధకమైన ఆహారం లేకపోవడం వల్ల మందులు నిష్ప్రయోజనం అవుతున్నాయని భావించి ట్రస్ట్ న్యూట్రిషన్ ఫుడ్ అందించే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు.ఇలాంటి కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా దాతలు స్వీకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మనం ఒకరికి సహాయం చేయడంలో వచ్చే తృప్తి ఎందులో రాదని ఆయన అన్నారు. సహాయాన్ని ధర్మంగా కాకుండా బాధ్యతగా గుర్తించాలన్నారు. తమ సంస్థ ద్వారా పేదలకు నిర్భాగ్యులకు ప్రభుత్వ పథకాలను అందించేందుకు కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా 200 మందికి బలవర్ధకమైన ఆహారం ప్యాకెట్లను అందజేశారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ నిర్మల్ కుమార్. జయప్రకాష్.కస్టమ్స్ అసిస్టెంట్ కమిషనర్ ఉషా కిరణ్. మరియమ్మ.తంబు రాజు. క్రాంతి కుమార్. డేవిడ్ లివింగ్స్టన్.రూట్ బినామీ శశిదేవి.హేమేందర్ పాల్గొన్నారు.

విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు

విశాలాంధ్ర -మనుబోలు:పవర్ గ్రిడ్ మనుబోలు ఆధ్వర్యంలో గూడూరు రైల్వే స్టేషన్ ఆవరణ మరియు మనుబోలు గ్రామ రహదారిలో విజిలెన్స్ అవగాహనా వారోత్సవ కార్యక్రమాలలో భాగంగా బుధవారం ర్యాలీ నిర్వహించడం జరిగింది.సంస్థ జనరల్ మనేజర్ శ్రీ కె. పరమేశ్వర రావు మాట్లాడుతూ, ప్రజలంతా అవినీతి నిర్మూలనలో తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం లో జీ ఎం కె.పరమేశ్వర రావు,డీ జీఎం రాములు, పవర్ గ్రిడ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కర్రతో కొట్టి అత్తను చంపిన అల్లుడు

విశాలాంధ్ర- కావలి రూరల్: అత్తను అల్లుడు కర్రతో కొట్టడంతో తలకు బలమైన గాయాలు అయ్యి మృతి చెందిన ఘటన బుధవారం కావలి మండలం నందిమ్మపురం గ్రామంలో చోటుచేసుకుంది. కావలి మండలం పెద్ద పట్టపు పాలెం పంచాయితీ నందెమ్మ పురంకు చెందిన కాటం గారి బాబు తండ్రి లేట్ తిరుపాలు 53 సం.లు అమ్మ అయిన జాలమ్మను కాటంగారి బాబు పెద్ద కుమార్తె సుబ్బలక్ష్మి భర్త అయిన ఆవుల మునెయ్య 27 తేదీన రాత్రి 22.30 గంటల సమయంలో కర్రతో తల మీద విచక్షణా రహితంగా కొట్టగా బలమైన రక్త గాయాలు అయినట్లు తెలిపారు. ముద్దాయి అయిన మునెయ్య అక్కడ నుండీ పారిపోయినట్లు సమాచారం. దెబ్బలు తగిలిన జాలమ్మను కావలిలోని డాక్టర్ ప్రవీణ్ హాస్పిటల్‌కు, అక్కడ నుంచి నెల్లూరులో నారాయణ ఆసుపత్రికి తీసుకుని పోయి అక్కడ నుండి మెరుగైన చికిత్స నిమిత్తం తిరుపతి రుయా హాస్పిటల్‌కి తీసుకు పోతుండగా మార్గ మధ్యలో చనిపోయినట్లుగా పోలీసులు తెలిపారు, బుధవారం కావలి రూరల్ పోలీస్ స్టేషన్‌కు వచ్చి మునెయ్యపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. ఈ రిపోర్ట్ మేరకు కావలి రూరల్ సీఐ రాజేశ్వరరావు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

పందుల పెంపకం దారుల వసతులను గురించి ఆరా తీసిన బుచ్చి కమిషనర్

విశాలాంధ్ర - బుచ్చిరెడ్డిపాలెం: బుచ్చిరెడ్డి పాలెం పట్టణంలోని పందుల పెంపక దారులను ఐసిడిఎస్ భవనంలోకి తరలిం చారు. దీంతో నగర కమీషనర్ చంద్రశేఖర్ రెడ్డి ఐసిడిఎస్ భవనంలో ఉన్న పందుల పెంపకదారులతో మాట్లాడి వసతులపై ఆరా తీశారు. వారికి అల్పాహారాన్ని అందజేశారు. మధ్యాహ్నం విందు కూడా ఏర్పాటు చేస్తా మని వారికి తెలిపారు. గత మూడు రోజుల నుంచి వారికి భోజన సదుపాయాన్ని ఆయన కల్పించారు. అనంతరం లుధియా అనే మహిళ మగ బిడ్డకు జన్మనిచ్చింది వారికి పండ్లు అందజేసి మహిళ ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. త్వరలోనే శాశ్వత పరిష్కారం చూపుతామని వారికి మరోసారి హామీ ఇచ్చారు.

వరదల్లో పనిచేసిన పారిశుద్ధ్య కార్మికులకు రెండు జతల దుస్తులు

విశాలాంధ్ర -కావలి: సెప్టెంబర్ నెలలో తుఫాన్ విపత్తుల్లో విజయవాడ బుడమేరు ప్రవాహ ప్రాంతాల్లో పనిచేసిన కావలి మున్సిపాలిటీ కి చెందిన వందమంది పారిశుద్ధ్య కార్మికులకు బుధవారం కావలి మున్సిపాలిటీ కమిషనర్ శ్రావణ్ కుమార్ దీపావళి పండగ సందర్భంగా రెండు జతల దుస్తులను అందజేశారు. తుఫాన్ విపత్తు వల్ల విజయవాడలోని బుడమేరు పొంగటంతో దాని ప్రభావం ప్రాంతాల్లో రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీ కార్మికులు పనిచేయడం జరిగింది. ఈ క్రమంలో కావలి మున్సిపాలిటీ నుంచి 100 మంది పారిశుద్ధ్య కార్మికులు విజయవాడ వెళ్లి పారిశుద్ధ్య పనులు చేపట్టారు. వారు మెరుగైన జనజీవనానికి విశేష కృషి చేశారు. దానికి ప్రభుత్వం వారు చేసిన కృషిని గుర్తించి దీపావళి పండుగ సందర్భంగా రెండు జతల దుస్తులను ఇవ్వాలని మున్సిపాలిటీలకు ఆదేశాలు జారీ చేశారు. అందులో భాగంగా బుధవారం కావలి కమిషనర్ వందమంది పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

బాణాసంచా దుకాణాలు వద్ద జాగ్రత్తలు పాటించాలి

విశాలాంధ్ర-ముత్తుకూరు : మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ఎందుకు బాగానే ఏర్పాటుచేసిన బోనాల సంఖ్య దుకాణదారులు అవసరమైన భద్రత ఏర్పాటు చేసుకోవాల్సి ఉంటుందని కృష్ణపట్నం సర్కిల్ ఇన్స్పెక్టర్ రవి నాయక్, ఎస్ ఐ విశ్వనాథ రెడ్లు దుకాణదారులకు సూచించారు. బుధవారం సాయంత్రం దుకాణాల వద్దలను సమీక్షించారు. సందర్భంగా దుకాణదారులకు మాట్లాడుతూ తప్పనిసరిగా ఏదైనా ప్రమాదం సంభవించినప్పుడు తక్షణం మట్టితో కలిగిన బకెట్లను ఏర్పాటు చేయాల్సి ఉంటుందన్నారు. అలాగే మీరు కూడా అందుబాటులో ఉంచుకోవాలని వారు సూచించారు. షాపులకు అనుమతులు ఉన్నాయా లేవా అని పత్రాలు అని కూడా పరిశీలించారు.

క్రీడల్లో రాణిస్తున్న విద్యార్థులను అభినందించిన -పోర్ట్ సిఈఓ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : కృష్ణపట్నం ఉన్నత పాఠశాలలో క్రీడల్లో రాణిస్తున్న విద్యార్థులను బుధవారం అదాని కృష్ణపట్నం పోర్టు సీఈవో జగదీష్ పటేల్ అభినందించారు కృష్ణపట్నం పోర్టు సామాజిక బాధ్యతలో భాగంగా అదాని ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు క్రీడల్లోని వివిధ విభాగాల్లో శిక్షణ ఇచ్చారు. అందులోభాగంగాజిల్లా స్థాయికిఎంపికైన విద్యార్థులు ఉన్నతపాఠశాల ఉపాధ్యాయులుబృందం విద్యార్థులతో కలసి పోర్టులో అదాని కృష్ణపట్నం పోర్టు సీఈఓ కలిశారు. ఈ సందర్భంగా సీఈవో జగదీష్ పటేల్ మాట్లాడుతూ గ్రామీణ విద్యార్థులు క్రీడల్లో రాణించే విధంగా అదాని ఫౌండేషన్ కృషి చేస్తుందన్నారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలని అందు వలన విద్యార్థులకు మానసిక వికాసం కలుగుతుందన్నారు విద్యార్థుల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఆయన ఈ సంద ర్భంగా తెలిపారు అనంతరం క్రీడల్లో వివిధ విభాగాల్లో జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైన వారిని అభినందించారు. అలాగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికై మంచి పేరు సాధించాలని కోరారుబాలికల విద్యార్థులు క్రికెట్, వాలీబాల్, అథ్లెటిక్స్ ఆడేందుకు శిక్షణ ద్వారా అదానీ అదానీ ఫౌండేషన్ కృషి చేస్తుండడం పట్ల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు కృష్ణపట్నం హైస్కూల్ విద్యార్థులు జిల్లా స్థాయి క్రికెట్, వాలీబాల్ అథ్లెటిక్ జట్టులో ఆడేందుకు ఎంపికైన వారు వారు త్వరలో రాష్ట్ర స్థాయి జట్టు ఎంపిక ప్రక్రియలో పాల్గొంటారని ఉపాధ్యాయులు సీఈఓ కు వివరించారు. కృష్ణపట్నం ఉన్నత పాఠశాల పిడి అరుణ కుమారి విద్యార్థులకు క్రికెట్ కోచింగ్ ఇతర క్రీడల కోచింగ్‌ను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆదాని ఫౌండేషన్ హెడ్ రాజేష్ రంజన్, డాక్టర్ రమేష్ బాబు, వి.ఉమ,అరుణ కుమారి , తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంట చిరుదివ్వెల కాంతులు వెలుగులీనాలి - ఎంపీ వేమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: చీకట్లను పారదోలుతూ వెలుగులు నింపే పండుగ.. దీపావళి అని, ప్రతి ఇంట చిరుదివ్వెల కాంతులు వెలుగులీనాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. గురువారం దీపావళి సందర్భంగా జిల్లా ప్రజలకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతికూల శక్తులు తొలగిపోయి నూతన వెలుగులు అందరి జీవితాల్లో రావాలని ఆయన ఆకాంక్షించారు. చెడుపై మంచి విజయం, అజ్ఞాన చీకటి నుండి విముక్తిని సూచిస్తుందని పేర్కొన్నారు. దీపావళి దివ్యకాంతులతో ప్రతి ఇంటా సుఖ సంతోషాలు, సిరి సంపదలు, సౌభాగ్యం, సమృద్ధి, స్నేహం వెల్లివిరియాలని... ప్రజలందరిపై ఆ మహాలక్ష్మి అమ్మవారి కటాక్షం మెండుగా ఉండాలని ఆకాంక్షించారు. రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తూ... ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తున్న పేదల పక్షపాతి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై అమ్మవారి ఆశీస్సులు నిండుగా ఉండాలని ఆకాంక్షించారు. ప్రజలు బాణాసంచా కాల్చే సమయంలో ప్రమాదాలకు గురికాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఆనందమయ దీపావళిని జరుపుకోవాలని సూచించారు.

వెంటనే ట్రాన్స్ఫార్మర్ మరమ్మతులు చేయిస్తా :ఏఈ.మధుబాబు

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: మండలంలోని పోలినేనిపాలెం గ్రామపం చాయతీలో గత మూడు నెలల నుంచి ఎస్సీ కాలనీ మధ్యలో కరెంటు ట్రాన్స్ఫారం నుంచి భూమిలోకి ఉన్న ఎర్త్ వైర్ల నుంచి కరెంటు పాస్ అవుతోంది. కాలనీవాసులకు ప్రమాదకరంగా మారిన ట్రాన్స్ఫారం. నిత్యం ఇబ్బందికరంగా మారింది. ఈ సమస్యని వలేటివారి పాలెం మండల ఏఈ మధుబాబు దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించి ఫీల్డ్ మీద ట్రాన్స్ఫార్‌ను పరిశీలించి పరిష్కరిస్తామని తెలియజేశారు.

ఈటెక్నో స్కూల్లో ఘనంగా దీపావళి వేడుకలు..

విశాలాంధ్ర - కావలి: పట్టణంలోని గాయత్రి నగర్ లోని సిబియస్ఈలో, అలానే వెంగళ్ రావు నగ ర్లో ఉన్నటువంటి నలంద ఈటెక్నో ఇంగ్లీష్ మీడి యం హైస్కూల్‌లో నలం ద పాఠశాలలో దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు సాంప్రదాయ దుస్తులతో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని అల్లరించారు. ఈ సందర్భంగా నలంద విద్యాసంస్థల అధినేత ఎం.డి మజహర్ మాట్లాడుతూ దీపావళి పండుగ పాపం పై పుణ్యం,అజ్ఞానంపై,జ్ఞానం విజయ సాధనకు సర్వ మత సామరస్యానికి ప్రతీక అని తెలిపారు. అలానే ఉపాధ్యాయులు దీపావళి పండుగ విశిష్టత గురించి విద్యార్థిని, విద్యార్థులకు తెలియ జేశారు. ప్రిన్సిపాల్ ఫరిదా బేగం మాట్లాడుతూ దుష్ట సంహారం కొరకు నరకాసురుడిని సత్యభామ శ్రీకృష్ణుడి సహాయంతో నరకాసురుడిని వదించినదని అన్నారు. అజ్ఞానం అనే చీకటిని ప్రాలద్రోలి విజయాన్ని జయించిన రోజు అని అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు వసీం, ఫహీంలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

70 ఏళ్లు పైబడిన ప్రతి వృద్ధుడికి ఆయుష్మాన్ వయా వందన కార్డ్

విశాలాంధ్ర -కావలి : భారతీయ జనతా పార్టీ కావలి పట్టణ అధ్యక్షులు కుట్టు బోయిన బ్రహ్మానందం మాట్లాడుతూ దేశంలో 70 ఏళ్ళు దాటిన వృద్ధులకు ఉచితంగా ఐదు లక్షల ఆరోగ్య భీమా, ఆయుష్మాన్ భారత్ స్కీమును ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించారని తెలిపారు. 70 ఏళ్ళు దాటిన వృద్ధులందరికీ ఉచితంగా ఐదు లక్షల ఆరోగ్య భీమా కవరేజ్ అందించే ఆయుష్మాన్ భారత్ జన్ ఆరోగ్య స్కీమును భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించారు. సామాజిక ఆర్థిక పరిస్థితులకు సంబంధం లేకుండా అందరికీ ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. ధన్వంతరి జయంతి తొమ్మిదవ ఆయుర్వేద దినోత్సవం పురస్కరించుకొని ఆయుష్మాన్ భారత్ ప్రధాన మంత్రి జన్ ఆరోగ్య యోజన పథకాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ పథకం వృద్ధుల ఆరోగ్య సంరక్షణలో కొత్త ప్రమాణాలను నిర్దేశిస్తుందని తెలిపారు. మూడోసారి అధికారంలోకి వస్తే 70 ఏళ్లు పైబడిన వృద్ధులందరికీ ఆయుష్మాన్ యోజన పరిధిలోకి తీసుకొస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చినట్లు అయిందని తెలిపారు. కుటుంబ ప్రాతిపదికన రూ. 5 లక్షల ఉచిత ఆరోగ్య బీమా కవరేజీతో 6 కోట్ల మంది వృద్ధుల పాటు సుమారు 4.5 కోట్ల కుటుంబాలకు ప్రయోజనం చేకూర్చడం ఈ పథకం లక్ష్యం. ప్రతి ఒక్కరు వృద్ధుడు ఈ పథకాన్ని ఉపయోగించుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి మంద కిరణ్ కుమార్, కూరాకుల సవీంద్ర, కిసాన్ మోర్చా పట్టణ ప్రధాన కార్యదర్శి మంగమూరి వెంకట్ రెడ్డి, దేవాండ్ల రాకేష్, మేదరమెట్ల మణిదీప్ పాల్గొన్నారు.

శనగ పంటలో తెగుళ్ల నివారణకు జీవశిలీంధ్ర

విశాలాంధ్ర-వలేటివారి పాలెం: మండలంలోని నలదల్పూరు గ్రామంలో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో భాగంగా కృషి విజ్ఞాన కేంద్రం కందుకూరు సీనియర్ శాస్త్రవేత్త డా.జి.ప్రసాద్ బాబు. వలేటివారి పాలెం మండల వ్యవసాయ అధికారి హేమంత్ భరత్కుమార్ ఆధ్వర్యంలో నల్ దల్ పూర్ గ్రామంలో శనగ పంటలో నేల ద్వారా ఆశించే వేరుకుళ్ళు, మొదలుకుళ్ళు, ఎండు తెగుళ్ల నివారణకు జీవ శిలీంద్రనాశీనులను వృద్ధి చేసే విధానం పై విధాన ప్రదర్శన చేసి రైతులకు చూపించారు. దీని కొరకు ట్రైకోడర్మా విరిడే, సూడోమోనాస్ జీవ శిలీంద్ర నాశినులనలను ఎకరాకు 2 కిలోలలు మరియు జీవన ఎరువులైన రైజోబియం, పి.ఎస్.బి, కె.ఎస్.బి. ఒక్కొక్కటి 2 కిలోలు చొప్పున కలిపి 100 కిలోల మగ్గిన లేదా చివికిన పేడ ఎరువు మరియు 50 కిలోల వేప చక్క కలిపిన మిశ్రమంలో పొరలు పొరలుగా వేసుకొని కలిపి దానిపై చివరగా 5 లీటర్ల నీటిలో 2 కిలోల బెల్లం కలిపిన నీటిని చిలకరించు కోవాలని చూపించారు. ఈ మిశ్రమం పై గొనె పట్టలు వేసి నీడలో 2 రోజులకు ఒకసారి పలుచగా నీళ్లు చాలుకోవాలని తెలిపారు. ఈ మిశ్రమం 15 రోజులకు పూర్తిగా జీవన సిలీంద్రాలతో నిండిపోతుందని తరవాత ఎకరాకు 100 కిలోల చొప్పున భూమిలో తేమ వున్నపుడు వేసుకొని దుక్కి దున్నుకోవడం ద్వారా ఇవి భూమిలో కలసిపోయి తద్వారా నేల ద్వారా సంక్రామించే తెగుళ్లు నివారించబడతాయని తెలిపారు.